అభివృద్ధికి నోచుకోని ఫణిగిరి బౌద్ధక్షేత్రం

- మౌలిక వసతులు లేక ఇబ్బందులు
- శిథిలావస్థకు చేరుతున్న బౌద్ధ సంపద
- అభివృద్ధి చేయాలని కోరుతున్న పర్యాటకులు


ఫణిగిరి గుట్టపై ఉన్న బౌద్ధస్థూపం


ఫణిగిరిలో తాత్కాలిక మ్యూజియంలో ఉన్న బౌద్ధ సంపద

నాగారం : బౌద్ధం హరివిల్లిన ప్రపంచస్థాయి క్షేత్రం ఫణిగిరి. నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి సమీపంలో ఏకశిల కొండపై ఉన్న ఈ బౌద్ధ క్షేత్రం ఎంతో ప్రత్యేకమైంది. రాష్ట్ర పురావస్తు శాఖ జరిపిన తవ్వకాల్లో ఎంతో ప్రాచీనమైన బౌద్ధసంపద బయల్పడిన ప్రాంతం. కానీ ఈ క్షేత్రం ప్రస్తుతం అభివృద్ధికి నోచుకోవడం లేదు. రాష్ట్రంలోని ప్రముఖ దేవస్థానాలకు, పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా అది ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు. బౌద్ధ క్షేత్రం వద్ద సరైన మౌలిక వసతులు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. ఫణిగిరి కొండపైకి మెట్లు లేకపోవడం, టాయిలెట్స్, నీటి సౌకర్యం లేకపోవడం, పరిసర ప్రాంతం అభివృద్ధి చేయకపోవడంతో ఈ క్షేత్రానికి రావడానికి పర్యాటకులు అవస్థలు పడుతున్నారు. అత్యంత ప్రసిద్ధిగాంచిన ఈ ఫణిగిరి బౌద్ధక్షేత్రానికి చైనా, జర్మనీ, మయన్మార్, భూటాన్, శ్రీలంక, బ్రిటన్ తదితర దేశాలనుంచి విద్యార్థులు, స్కాలర్స్, బౌద్ధ సన్యాసులు, పర్యాటకులు వస్తుంటారు. ఇంత ఘన చరిత్ర ఉన్న ఈ బౌద్ధ క్షేత్రం వద్ద కనీసం మౌలిక వసతులు లేకపోవడం గమనార్హం.

రక్షణ కరువు..

కొండపై జరిపిన తవ్వకాల్లో బౌద్ధ శిల్పాలు, సీసపు నాణేలు లాంటి ఎన్నో విలువైన వస్తు సంపద బయటపడింది. కానీ ఆ సంపదను భద్రపర్చేందుకు పక్కా భవనం కానీ, ప్రత్యేకమైన మ్యూజియం కానీ లేదు. దీంతో బౌద్ధ సంపదకు రక్షణ కరువైంది. ఈ బౌద్ధ సంపదను గ్రామంలో ఉన్న ఓ శిథిలావస్థ భవనంలో పొందుపర్చారు. గతంలో ఫణిగిరిలో మ్యూజియం నిర్మించేందుకు 30 గుంటల స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలంలో మ్యూజియం చేపట్టాల్సి ఉండగా ఇప్పటి వరకు అడుగు ముందుకు పడలేదు. మ్యూజియం నిర్మించి కళా ఖండాలను భద్రపరిస్తే ఇవి పర్యాటకులను ఆకట్టుకోనున్నాయి.

అమలుకు నోచుకోని హామీలు..

ఫణిగిరి బౌద్ధ క్షేత్రం అమరావతి, నాగార్జునకొండతో సమానమైన బౌద్ధ సంపదను కలిగి ఉంది. ఈ బౌద్ధక్షేత్రం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి రూ.3కోట్లతో ప్రణాళికలు రూపొందించామని గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్ ప్రకటించారు. ఫణిగిరి కొండపై గెస్ట్‌హౌజ్, కొండపైకి మెట్లకోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ వీటిలో ఏ ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఫణిగిరి బౌద్ధక్షేత్రంలో మౌలిక వసతులు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఫణిగిరి బౌద్ధ క్షేత్రం వద్ద మౌలిక వసతులు కల్పించాలి. నిత్యం ఫణిగిరి గుట్టకు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వచ్చి వెళ్తుంటారు. బౌద్ధ సంపద శిథిలమవ్వకుండా గ్రామంలో పక్కా భవనం నిర్మించి, ప్రత్యేకమైన మ్యూజియం ఏర్పాటు చేయాలి.

– నాతి వీరమల్లు, ఫణిగిరి

అభివృద్ధికి చొరవ చూపాలి



ఫణిగిరి బౌద్ధక్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి. గుట్ట చుట్టూ ప్రత్యేకమైన కారిడార్ ఏర్పాటు చేసి, సందర్శకులకు వసతి గృహంతో పాటు మౌలిక వసతులు కల్పించాలి. బౌద్ధక్షేత్రం పక్కనే మెగా పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేశాం. ఇది పర్యాటకులకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణానికి దోహదపడుతుంది. కనీస వసతులు కల్పిస్తే ఫణిగిరి గొప్ప పర్యాటక ప్రాంతంగా మారుతుంది.

– గట్టు నర్సింహారావు, సర్పంచ్, ఫణిగిరి

సంక్రాంతి సంబరాల నిర్వహణ అభినందనీయం


బహుమతులు అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షర సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, కోలాటం, పతంగుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. వినూత్న రీతిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న అక్షర ఫౌండేషన్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్, ప్రసాద్, ఉపేంద్రాచారి, నాగయ్య, జనార్దనాచారి, హనుమాచారి, తిరుమల్‌రెడ్డి, పాపయ్య, శృతి, మాధవి పాల్గొన్నారు.

కంటి వెలుగుకు సన్నద్ధం

- 18 నుంచి కంటి పరీక్షలు
- సిబ్బందికి శిక్షణ పూర్తి


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు (ఫైల్)

అర్వపల్లి : ప్రభుత్వం రెండో విడత నిర్వహించనున్న కంటి వెలుగు పరీక్షలకు మండల వైద్యాధికారులు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. దీనికి సంబంధించిన సిబ్బంది కేటాయింపు కూడా పూర్తయింది. మండలంలోని గ్రామాల వారీగా నిర్వహించే తేదీలను కూడా నిర్ణయించారు.

గ్రామాల వారీగా ఇలా..

జాజిరెడ్డిగూడెం మండలంలోని జాజిరెడ్డిగూడెంలో ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 9 వరకు 16 రోజులు, కాసర్లపహాడ్‌లో ఫిబ్రవరి 10 నుంచి 21 వరకు 8 రోజులు, కొమ్మాలలో 22 నుంచి మార్చి 2 వరకు 8 రోజులు, కోడూరులో మార్చి 3 నుంచి 13 వరకు 11 రోజులు, నాన్యతండాలో 14 నుంచి 16 వరకు 2 రోజులు, లోయపల్లిలో 16 నుంచి 21 వరకు 6 రోజులు, కోమటిపల్లిలో 23 నుంచి 24 వరకు 2రోజులు, సూర్యనాయక్‌తండాలో 27 నుంచి 29 వరకు 3రోజులు, తిమ్మాపురంలో మార్చి 31 నుంచి ఏప్రిల్ 19 వరకు 11 రోజులు, అడివెంలలో 20 నుంచి 27 వరకు 6 రోజులు, వేల్పుచెర్లలో 28 నుంచి ఏప్రిల్ 1 వరకు 3 రోజులు, కుంచమర్తిలో ఏప్రిల్ 2 నుంచి 5 వరకు 8 రోజులు, ఉయ్యాలవాడలో 8 నుంచి 10 వరకు 3రోజులు, రామన్నగూడెంలో 11 నుంచి 18 వరకు 8 రోజులు, అర్వపల్లిలో 19 నుంచి ఏప్రిల్ 5 వరకు 8 రోజులు, పర్సాయపల్లిలో ఏప్రిల్ 6 నుంచి 14 వరకు 7 రోజులు, బొల్లంపల్లిలో 15 నుంచి 22 వరకు 6 రోజులు కంటి పరీక్షలు జరగనున్నాయి. కాగా పరీక్ష చేయించుకున్న వారికి వెంటనే రీడింగ్ కంటి అద్దాలు ఇవ్వనున్నారు.

షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తాం



ప్రభుత్వం ఆదేశించిన షెడ్యూల్ ప్రకారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభిస్తాం. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 22 వరకు మండలంలో కంటి పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే ఈ కార్యక్రమంపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం పూర్తయింది.

– హర్షద్, వైద్యాధికారి

క్లుప్తంగా

ఓపెన్ అడ్మిషన్లకు 13 వరకు గడువు

అర్వపల్లి : 2022–23 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ మీడియట్, 10వ తరగతి ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువును ఈ నెల 13 వరకు పొడగించినట్లు అర్వపల్లి ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్ జెల్లా ప్రసాద్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ సైరెడ్డి మల్లారెడ్డి ఆదివారం తెలిపారు. ఇతర వివరాలకు 9848847273 సెల్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని మాచారంలో నిర్మిస్తున్న శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయానికి ఎంపీపీ నెమ్మాది భిక్షం రూ.50 వేలు, డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ చెక్కులను ఆలయ నిర్వహణ కమిటీ చైర్మన్ బొల్లక బొబ్బయ్యకు ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో పోలెబోయిన నర్సయ్య, పేరం మధు, బొల్లక రామయ్య, సైదులు, సాదయ్య, నగేష్, దేవయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ ప్రభుత్వం అంతర్గత రహదారులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని దుబ్బగూడెంలో రూ.12 లక్షల డీఎంఎఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మిర్యాల వెంకటరెడ్డి, కాకా కృపాకర్‌రెడ్డి, కసగాని బ్రహ్మం, ముక్కలపల్లి గామయ్య, ఉప్పయ్య, సంజీవరెడ్డి, గునగంటి లింగయ్య ఉన్నారు.

శేఖర్ మృతి తీరని లోటు


శేఖర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి, తదితరులు

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బంటు శేఖర్ మృతి పార్టీకి తీరని లోటని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మండలి పిచ్చయ్య, ముత్తినేని శ్రీనివాస్, కోనం వెంకన్న, నారాయణ, ప్రవీణ్‌రెడ్డి, నకిరేకంటి వెంకన్న, బొమ్మకంటి కృష్ణ, చెరుకు ఉపేందర్, లింగారెడ్డి, దేవయ్య, సతీష్, శ్రీను, సందీప్ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

కోదాడఅర్బన్ : వాసవీ ఇంటర్‌నేషనల్ క్లబ్ దేశవ్యాప్తంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలో వాసవీక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా సామాజిక సేవా సంస్థలను స్థాపించిన మహనీయుల ఆలోచనలు అభినందనీయమన్నారు. తోటి వారికి ఎంతో కొంత సేవ చేయాలనే సంకల్పంతో 1996లో మొదలైన వాసవీ క్లబ్ సంస్థ నేడు వేలాది మంది సభ్యులతో అభివృద్ధి చెందడం గర్వకారణమని తెలిపారు. నూతన కార్యవర్గం గత కార్యవర్గం కన్నా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలని కోరారు. వాసవీ వనితా క్లబ్‌కు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, నూతన కార్యవర్గం, ఇతర ఆర్య వైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండల పరిధిలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం ముకుందాపురం గ్రామానికి చెందిని పోలిశెట్టి ఇందిర, కుమారుడు హరిసాయి వృద్ధులకు, మానసిక దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ, మురారిశెట్టి చంద్రయ్య, హైమావతి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కొండ్రు గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పెన్షనర్ల దినోత్సవం


మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు సీతారామయ్య

తిరుమలగిరి : తిరుమలగిరిలో ఆదివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకుడు రావెల్ల సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తిరుమలగిరిలో విశ్రాంత ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలు ప్రకటించడం ఎంతో అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, కొత్త పీఆర్సీ కమిటీ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గొట్టిపర్తి సుదర్శన్ రావు, జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.రాంబాబు, రవీందర్‌రెడ్డి, పద్మారెడ్డి, పుల్లయ్య, వి.నర్సయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రాములు, అనసూయమ్మ, సుజాత, వెంకట్‌రెడ్డి, దామోదరాచారి, జైపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, అమృతారెడ్డి, భిక్షం, రుక్మిణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, ఏబికేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. గ్రామీణ స్థాయి యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యానాల సుధాకర్‌రెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, సంపెట కృష్ణమూర్తి, ఉపేందర్, సతీష్, యూత్ అధ్యక్షుడు బయ్యం వికాస్, పరశురాములు, లక్ష్మణ్, గంగరాజు, ఏకస్వామి, బాలరాజు, సాయికిరణ్, మహేష్, పవన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక


బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కందుల దశరథరామారావు, చల్లా వేణుధర్‌రెడ్డి, తండ లింగమూర్తి, బూర్గుల రాంబాబు, జీడి మహేష్, నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


తిరుమలగిరిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004–05 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోదుగు దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, సురేష్, వెంకట్‌నారాయణ, మల్లయ్య, రఘుపతి, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, శ్రీనివాస్, ఉప్పలయ్య, విద్యార్థులు కూరాకుల మల్లయ్య, ఆకుల ఉపేందర్, శిరీష, మంగ, మధు, శిరీష, ఉపేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో వైభవంగా మహాసౌరహోమం


సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతిస్వరూప సూర్యనారాయణస్వామి ద్వాదశ ఆదిత్య క్షేత్రంలో ఆదివారం మహాసౌరహోమాన్ని వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మినిఛాయాసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామ కోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద సత్రంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, గణపురం నరేష్, మారం కోటిరెడ్డి, గుడిపల్లి జైపాల్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో ఆదివారం మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దాతలు సంక్రాంతి ఫౌండేషన్ వారితో పాటు వన్నా మల్లేశ్వరరావు పద్మజారాణి దంపతులు ఏర్పాటు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాసునాయుడు, బర్మవత్ సీతరాంసింగ్, గడ్డం సూర్యారెడ్డి, పట్టా నాగరాజు ఉన్నారు.

అయోధ్య శ్రీరామ పాదుకల పూజ


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

భానుపురి : అయోధ్య నుంచి తరలివచ్చిన శ్రీరామ పాదుకలకు ఆదివారం జిల్లా కేంద్రంలోని సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్‌గుప్త నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి పాదాలకు స్వయంగా వారి స్వహస్తాలతో అభిషేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఈగ దయాకర్ గుప్తా మాట్లాడారు. అయోధ్య భాగ్యనగర శ్రీ సీతారామ ఫౌండేషన్ నిర్వాహకులు చల్లా శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా శ్రీ రామ పాదుకల సందర్శనలో భాగంగా యాత్రను ఆదివారం సూర్యాపేటకు ఆహ్వానించి పాదుకలకు ప్రత్యేక పూజలు జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్టు సభ్యులు మిర్యాల శివకుమార్, బొల్లం సురేష్, గోపారపు రాజు, కర్నాటి శేఖర్, రావులపెంట రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం


మద్దిరాల : గుమ్మడవెల్లిలో ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నూతనకల్ : ఆర్థికసాయం అందజేస్తున్న తాదోజు వాణిశ్రీకాంత్‌రాజ్

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వల్లెపు యల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడి చిత్రపటానికి ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, టీఆర్ఎస్ నాయకులు ఆదివారం నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయంతోపాటు 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోడెం వెంకన్న, మామిడి చంద్రయ్య, గాదుదుల లింగరాజు, వల్లెపు వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చిల్పకుంట్లలో..

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల ఎల్లమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాదోజు వాణిశ్రీకాంత్ రాజ్ సందర్శించి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేల నగదు అందజేశారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

మునగాల : కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఏఐటీయూసీ డివిజన్ నాయకుడు మేకల శ్రీనివాసరావు కోరారు. ఆదివారం మండలం కేంద్రంలో నియోజకవర్గ స్థాయి భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృతస్థాయి సమావేశాన్ని సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాగా ఈ సమావేశంలో పలువురు భవన నిర్మాణ సంఘం నాయకులు, మేస్త్రీలు పాల్గొని పలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. సంవత్సరం పాటు పాత కూలిరేట్లు ఇవ్వాలని, ఎవరూ కూలి పెంచే ప్రయత్నం చేయకూడదని చేసిన తీర్మానాన్ని పలువురు మేస్త్రీలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో మేస్త్రీలు, అనుబంధ సంఘాల నాయకులు పల్లపు శ్రీను, ఒగ్గు సైదులు, వీరయ్య, మల్లికార్జున్, మునగాల మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ దస్తగిరి, మామిడి నాగేంద్రబాబు, మేస్త్రీలు అల్లి నాగరాజు, పాషా, కోల ఆంజనేయులు, జానీపాషా, అయ్యన్న, సురభి రమేష్, కనకయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు స్నేహితుల చేయూత


పెన్‌పహాడ్‌లో స్నేహితురాలికి ఆర్థికసాయం అందజేస్తున్న తోటి స్నేహితులు


అర్వపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న తోటి స్నేహితులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1999–2000 టెన్త్ బ్యాచ్ విద్యార్థిని బొల్లెద్దు సుజాత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో ఆమె ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆనాటి విద్యార్థులు ఆదివారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీను, కర్నాటి శ్రీనివాస్, చామకూరి వెంకటేశ్వర్లు, ఒగ్గు లక్ష్మి, దండెంపల్లి దేవేందర్, భూక్య సైదా, ఒగ్గు రవి పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెంలో..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది సైదుల సోమనర్సయ్య ఇటీవల మృతిచెందాడు. దీంతో ఆయన కుమారుడు సైదుల మహేష్‌తో చదువుకున్న 2007–2008 టెన్త్ బ్యాచ్ జెడ్పీహెచ్ఎస్ స్నేహితులు ఆదివారం రూ. 33,100 ఆర్థికసాయం అందజేశారు.

ఎమ్మెల్యే టికెట్ స్థానికులకే కేటాయించాలి


తుంగతుర్తిలో రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్‌ను స్థానిక నాయకులకే కేటాయించాలని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం మండల కేంద్రంలో తుంగతుర్తి ఆత్మగౌరవం పేరిట నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్థానిక నాయకులకు ఓటేసి గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఉండేదని, స్థానికేతరులకు అవకాశం ఇవ్వడంతో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకుండా దోపిడీకి గురవుతుందని తెలిపారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గానికి రావాల్సిన నిధులు దారి మళ్లించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. స్థానికేతరులు కేవలం ఇసుక దోపిడీ, భూకబ్జాలు, మద్యం వ్యాపారాల కోసమే తుంగతుర్తిపై గురిపెట్టారని విమర్శించారు. నియోజకవర్గ సమస్యలపై నిర్దిష్ట ప్రణాళికతో అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్, వైఎస్సార్‌టీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న, బీఎల్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ పాల్వాయి నగేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా, బాష బోయిన వేణురాజ్, పులిగిళ్ల ప్రియాంకర్, చెరకు విజయ్‌కుమార్, కొండ రాజు, అజయ్, కిరణ్, బంగారాజు, సాయికృష్ణ, లింగయ్య, యాకన్న, గణేష్, గంధార్, శ్రీధర్, రంగయ్య, అఖిల్, రాము, అభినయ్, ధరేంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

నడిగూడెం : మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బోధకాలు వ్యాధి కారకమైన మైక్రోఫైలేరియా గుర్తింపునకు ఆదివారం వైద్యసిబ్బంది రక్తనమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి రక్త నమూనాలను సేకరించారు. అలాగే బోధకాలు వ్యాధిగ్రస్తుల ఇళ్ల చుట్టూ డ్రెయినేజీ నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, జెడ్పీటీసీ బాణాల కవిత, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, వైద్యబృందం పాల్గొన్నారు. ఇటీవల సిరిపురంలో నిర్వహించిన పరీక్షల్లో ఓ పాజిటివ్ కేసు వచ్చినట్లు వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు.


రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్యబృందం

శ్రీవేంకటేశ్వర స్వామికి మంగళ నీరాజనాలు


మంగళహారతి పలుకుతున్న భక్తులు

భానుపురి : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం తెల్లవారుజామున శ్రీ గోదా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామికి భక్తులు మంగళ నిరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి వై. శ్రీనివాస రెడ్డి, అర్చకులు శ్రీహరి ఆచార్యులు సంకర్షణ, హరిచరణ్, ఫణికుమార్, విష్ణువర్ధన్, ఆండాళ్ గోష్టి వికాస తరంగిణి భక్తులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి కృషి

అనంతగిరి : గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని కొండిన్య గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికులకు మంజూరైన నూతన లైసెన్స్‌లను ఆదివారం ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. 30సంవత్సరాలుగా కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కొండిన్య గౌడ సంఘం సభ్యులు శాలువాలు, గజమాలలతో ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయ్యాల వీరయ్యగౌడ్, కాసాని రాములు, వెంకటేశ్వర్లు, సైదమ్మ, వీరయ్య, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.